నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం | 04 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## కలెక్టరేట్‌లో బాలుని మృతదేహంతో తల్లి ఆందోళన



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నగరంలో అమానుష ఘటన చోటు చేసుకుంది. సోమవారం కలెక్టరేట్‌లో ఓ తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. మూలపేటకు చెందిన శ్రీకాంత్, వరలక్ష్మి దంపతుల కుమారుడు రితిక్ నందన్‌కు పుట్టుకతో బ్రెయిన్ ట్యూమర్ ఉంది. దీంతో భర్త శ్రీకాంత్.. భార్య, బిడ్డలను పట్టించుకోకుండా వెళ్లిపోయారని బాధిత తల్లి నన్నం వరలక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో బాలుడు రితిక్ నందన్ మృతి చెందడంతో తల్లి వరలక్ష్మి కొడుకు మృతదేహంతో కలెక్టరేట్‌కు వచ్చింది. అక్కడ కూర్చుని ఆందోళన చేపట్టింది. తన భర్త శ్రీకాంత్ తమను పట్టించుకోలేదని వాపోయింది. శ్రీకాంత్ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నారన్నారని, తమకు న్యాయం చేయాలని వరలక్ష్మి వేడుకుంది. దీంతో స్పందించిన కలెక్టర్ ఆనంద్ తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# డిప్యూటీ మేయర్‌గా తహసీన్

- అధికారికంగా ప్రకటించిన ప్రిసైడింగ్ అధికారి కె కార్తీక్
- ఓటింగ్ ద్వారా ఎన్నుకున్న కార్పొరేటర్లు
- తహసీన్‌కు ఎమ్మెల్యే కోటంరెడ్డితో పాటు 41 మంది కార్పొరేటర్ల మద్దతు
- వైసీపీ అభ్యర్థి కరీముల్లాకు ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు 12 మంది కార్పొరేటర్ల మద్దతు
- నెల్లూరు నగర అభివృద్ధి కోసం పని చేస్తా : డిప్యూటీ మేయర్ తహసీన్
- వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో 54 డివిజన్లలో మేమే గెలుస్తాం : ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
- ఈ ఎన్నిక అప్రజాస్వామికం.. న్యాయపరంగా కోర్టుకెళ్తాం : ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి
- డిప్యూటీ మేయర్ తహసీన్‌కు మంత్రులు నారాయణ, ఆనం అభినందన

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**



నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా 48వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ తహసీన్ ఎంపికయ్యారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అధ్యక్షత వహించి కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ కరీముల్లాను కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాసయాదవ్, వేలూరు ఉమా మహేష్ ప్రతిపాదించారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా 48వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ తహసీన్‌ను కార్పొరేటర్లు కరణం మంజుల, కర్తం ప్రతాప్‌రెడ్డి ప్రతిపాదించారు. ఇద్దరు అభ్యర్థులకు మద్దతుదారులు చేతులు ఎత్తి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. కరీముల్లాకు 12 ఓట్లు రాగా, తహసీన్‌కు 41 ఓట్లు వచ్చాయి. దీంతో డిప్యూటీ మేయర్‌గా తహసీన్ ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి కె.కార్తీక్ ప్రకటించారు. ఎన్నిక ప్రక్రియలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,

-మిగతా 2లో



### డిప్యూటీ మేయర్ ఎన్నిక
# అప్రజాస్వామ్యకం

**విప్ ఉల్లంఘించిన వైసీపీ కార్పొరేటర్లపై వేటు తప్పదా ?**

- ఎన్నికకు మేయర్ దూరం - రూప్ వర్సెస్ బొబ్బలి
- వ్యూహాత్మకంగా పావులు కదిపిన టీడీపీ
- ప్రిసైడింగ్ అధికారిని నిలదీసిన ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరపాలక సంస్థలోని డిప్యూటీ మేయర్ ఎన్నిక కోసం సోమవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గతంలో డిప్యూటీ మేయర్‌గా ఖలీల్ అహ్మద్ రాజీనామా చేయడంతో ఈ స్థానం ఖాళీ అవడం జరిగింది. దీంతో ఎన్నిక అనివార్యం తప్పలేదు. గతంలో వైసీపీకి 54 మంది కార్పొరేటర్లు ఉండడంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుత రాజకీయ

-మిగతా 2లో

### డిప్యూటీ మేయర్ ఎన్నికలో వైసీపీదే
# నైతిక విజయం

**ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర, రూరల్ కార్పొరేటర్లతో కలిసి డిప్యూటీ మేయర్ ఎన్నికలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. డిప్యూటీ మేయర్ ఎన్నికలో టీడీపీ గెలిచినప్పటికీ నైతికంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా కార్పొరేటర్ కరిముల్లాని నిలిపి వైసీపీ బీఫామ్ అందజేసిందన్నారు. టీడీపీ కనీసం బీఫామ్ కూడా.. ఇవ్వలేని దుస్థితిలో.. అభ్యర్థిని పోటీకి నిలిపిందని

-మిగతా 2లో

### బుచ్చి వైస్ చైర్మన్లు
# టీడీపీ వశం

- కింగ్‌మేకర్‌గా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి
- వైస్ చైర్మన్లుగా టీడీపీ బలపరిచిన యరటపల్లి శివకుమార్‌రెడ్డి, పఠాన్ నస్రీన్‌ఖాన్
- ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పాలన విజయం
- పదవులు రానివారు నిరుత్సాహపడొద్దు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :**

ఉత్కంఠభరితంగా మారిన బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ వైస్ చైర్మన్ల ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో టీడీపీ బలపరిచిన 8 వార్డు కౌన్సిలర్

-మిగతా 2లో

### మతావిద్వేషాలు
# రెచ్చగొట్టొద్దు




- ముగిసిన సీపీఎం మహాసభలు
- ఎరుపెక్కిన సింహపురి వీధులు
- నూతన రాష్ట్ర కార్యదర్శిగా వి.శ్రీనివాసరావు
- 49 మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీ
- 15 మందితో నూతన కార్యవర్గం
- 5 మందితో కంట్రోల్ మిషన్

7లో..

# మేమంతా ప్రశాంతమ్మ వెంటే !

- అభివృద్ధియే మా అజెండా అంటూ.. టీడీపీకి జై కొట్టిన వైసీపీ కౌన్సిలర్లు
- ప్రశాంతమ్మ నాయకత్వంలోనే పని చేస్తాం

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాళెం వైసీపీ కౌన్సిలర్ల మదిలో అదేమాట. ఏడు నెలలుగా ఎమ్మెల్యే వేమిరెడ్డి దంపతులు రాజకీయాలకు అతీతంగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చూశారు. ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు పడుతున్న తపన చూశాక.. వీరు మాటల మనుషులు కాదు, చేతల మనుషులని తెలుసుకున్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక



కొట్లాటలు లేవు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అక్రమ కేసుల ఊసే లేదు. అభివృద్ధి తప్ప.. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, దుర్మార్గాల ప్రస్తావన లేనే లేదు. అభివృద్ధి వైపు అడుగు లేద్దాం అనుకున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ ఛైర్‌పర్సన్‌తో సహా మొత్తం 12 మంది వైసీపీ కౌన్సిలర్లు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో టీడీపీ చెంతకు చేరారు. మోర్ల సుప్రజ (ఛైర్‌పర్సన్), కోటంరెడ్డి లలితమ్మ (మాజీ వైస్ ఛైర్‌పర్సన్), కత్తి నాగరాజు, అందే పెంచల ప్రత్యూష, షేక్ షేక్ రహమద్ బాషా, పఠాన్ నస్రీన్ ఖాన్, యరటపల్లి వెంకట శివకుమార్ రెడ్డి, బెలుం మల్లారెడ్డి, రాచూరు సత్య నారాయణ, పుట్ట లక్ష్మీకాంతమ్మ, చీర్ల ప్రసాద్, కత్తి శ్రీదేవి పలువురు బుచ్చి పట్టణ వైసీపీ ముఖ్య నాయకులు వైసీపీ వీడి ప్రశాంతమ్మ నాయకత్వంలో టీడీపీకి జై కొట్టారు.

## డిప్యూటీ మేయర్ ఎన్నిక అప్రజాస్వామ్యకం

*(మొదటి పేజీ తరువాయి)*

కారణాల వల్ల వైసీపీలో ఉన్న 42 మంది కార్పొరేటర్లు టీడీపీలోకి రావడంతో వైసీపీ అభ్యర్థిగా డిప్యూటీ మేయర్‌గా పోటీ చేసిన ఎస్.కె కరీముల్లా ఘోర పరాజయం కావడం జరిగింది. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 54 మంది సంఖ్యాబలం ఉన్న విషయం తెలిసిందే. అయితే వారిలో 42 మంది కార్పొరేటర్లు ప్రత్యక్షంగా చెయ్యి ఎత్తే పద్ధతిలో టీడీపీ బలపరిచిన 48వ డివిజన్ కార్పొరేటర్ తహసీన్‌కు ఎన్నుకున్నారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ ఎస్.కె కరీముల్లాకు కేవలం 12 మంది కార్పొరేటర్లు మాత్రమే ప్రత్యక్షంగా మద్దతు పలికారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేషన్ విప్ ఊటూకూరు నాగార్జున జారీ చేశారు. అందుకు సంబంధించి ముందుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ మేయర్‌గా పోటీ చేసే అభ్యర్థి బిఫారంను ప్రెసిడింగ్ అధికారికి అందజేయడం జరిగింది. అయితే టీడీపీకి కార్పొరేషన్‌లో ఒక కార్పొరేటర్ కూడా లేకపోవడంతో వైసీపీ నుండి గెలిచిన కార్పొరేటర్లను పార్టీలో చేర్చుకోవడం జరిగింది. పార్టీకి, కార్పొరేటర్ పదవి రాజీనామా చేయాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మకంగా పావులు కదిపింది. కార్పొరేషన్‌లో మొత్తం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సింబల్ మీద గెలిచినవారే కావడం విశేషం. ఈ నైపథ్యంలో ప్రత్యక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలోకి చేరిన అభ్యర్థి టీడీపీ గుర్తుపెట్టుకుని పోటీ చేస్తే అనర్హత వేటు పడుతుందని గమనించిన తెలుగుదేశం పార్టీ.. స్వతంత్ర అభ్యర్థిగా టీడీపీ తహసిన్‌ను బరిలోకి దింపింది. దీంతో ఆమె విజయం సునాయాసమైంది. ఈ ఎన్నిక ప్రత్యక్షంగా చేతులెత్తే పద్ధతి కావడంతో వైయస్సార్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు కూడా స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన తహసీన్‌కు మద్దతు పలికారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆమెకు ఎమ్మెల్యేతో సహా 41 మంది మద్దతు పలికారు. అదేవిధంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డితో సహా 12 మంది సభ్యులు మాత్రమే మద్దతు పలికారు. ఇదిలా ఉండగా ఎన్నిక ప్రారంభం ముందుగా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వలస వెళ్లిన టీడీపీ అభ్యర్థులు ముందుగా టీడీపీ తరఫున తహసిన్‌కు మద్దతిస్తున్నామని తెలపడంతో ఈ విషయం తెలుసుకున్న వైసీపీ అభ్యర్థి బొబ్బలి శ్రీనివాస్ యాదవ్ ఏ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారో ప్రెసిడింగ్ అధికారిని కోరగా, దీంతో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ ఆగ్రహంతో బొబ్బల శ్రీనివాస యాదవ్‌పై దూసుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో ఒక్కసారిగా కౌన్సిల్ హాలు గందరగోళంగా మారింది. మేయర్‌తో సహా 541 మంది సభ్యులు డిప్యూటీ ఎన్నికకు ఇద్దరు సభ్యులు మాత్రమే ఎన్నికకు గైర్హాజరయ్యారు. అందులో మేయర్ పొట్లూరు స్రవంతి కూడా డిప్యూటీ మేయర్ ఎన్నికకు గైర్హాజరవడం కోసమెరుపు.

# డిప్యూటీ మేయర్‌గా తహసీన్

*(మొదటి పేజీ తరువాయి)*

ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



**నెల్లూరు నగర అభివృద్ధి కోసం పనిచేస్తాను : డిప్యూటీ మేయర్ తహసీన్**

డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సయ్యద్ తహసీన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తనకు అవకాశం కల్పించిన మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నెల్లూరు నగర అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని ఆమె చెప్పారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గెలుపోటములు సహజమని తాము ఎప్పుడూ ప్రజలతోనే ఉంటామని చెప్పారు.

**వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో 54 డివిజన్లలో మేమే గెలుస్తాం : ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో నెల్లూరులోని 54 డివిజన్లలో తమ అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్‌బాబుకు గిఫ్ట్‌గా అందిస్తామని చెప్పారు. డిప్యూటీ మేయర్‌గా తహసీన్‌ను ఎన్నుకునేందుకు సహకరించిన మంత్రి నారాయణ, కూటమి నేతలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**డిప్యూటీ మేయర్ తహసీన్‌కు మంత్రులు నారాయణ, ఆనం అభినందన**

నెల్లూరు నగరపాలకసంస్థ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సయ్యద్ తహసీన్‌ను మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కృష్ణారెడ్డి అభినందించారు. డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన అనంతరం మంత్రి నారాయణ నివాసంలో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిని తహసీన్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు తహసీన్‌ను ప్రత్యేకంగా అభినందించి నెల్లూరు నగర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కృష్ణారెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి డిప్యూటీ మేయర్ తహసీన్ ను అభినందించారు.

## బుచ్చి వైస్ చైర్మన్లు టీడీపీ వశం



*(మొదటి పేజీ తరువాయి)*

పఠాన్ నస్రీన్ ఖాన్, 9వ వార్డు కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్ రెడ్డిలు వైస్ చైర్మన్లుగా ఎన్నికయ్యారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉన్న బుచ్చి నగర పంచాయతీలో టీడీపీ బలపరిచిన పఠాన్ నస్రీన్ ఖాన్, యరటపల్లి శివకుమార్ రెడ్డిలు వైసీపీ వైస్ చైర్మన్ అభ్యర్థులు కందుకూరు యానాది రెడ్డి, ప్రమీలమ్మలపై 14 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ఎల్.శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యురాలి హోదాలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. బుచ్చి నగర పంచాయతీలో వైస్ చైర్మన్ల గెలుపును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజయంగా అభివర్ణించారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తున్న చంద్రబాబు నాయుడు జనరంజక పాలనకు ఆకర్షితులై బుచ్చి వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ వైపు అడుగులేశారన్నారు. ప్రజలతో మమేకమై పని చేసి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపాలని గెలుపొందిన వైస్ చైర్మన్లకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ప్రజల కోసం పని చేసి పదవులకు వన్నె తేవాలని వైస్ చైర్మన్లుగా ఎన్నికైన యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్‌లకు సూచించారు. బుచ్చి పట్టణ అభివృద్ధి దిశగా అడుగులేయాలని కోరారు. పదవులు రానివారు నిరుత్సాహ పడవద్దని, అర్హులకు తప్పక న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికై తాను నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో బుచ్చి నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, తెలుగుదేశం నాయకులు ఎంవీ శేషయ్య, బత్తుల హరికృష్ణ, యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల అనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ ఎన్నికలో వైసీపీదే నైతిక విజయం

*(మొదటి పేజీ తరువాయి)*

ఎద్దేవా చేశారు. ఇండిపెండెంట్‌గా అభ్యర్థిని పెట్టుకొని వైసీపీ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్ల చేత.. తెలుగుదేశం పార్టీ ఓట్లు వేయించుకోవడం దుర్మార్గమన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేసిందన్న భయంతోనే.. తెలుగుదేశం పార్టీ ఇండిపెండెంట్‌గా పోటీకి దిగిందని తెలియజేశారు. అయినప్పటికీ.. వైసీపీ బీఫామ్‌తో పోటీ చేసిన అభ్యర్థికి ఓట్లు వేయని.. వారందరూ విప్ ఉల్లంఘించినట్లేనని, వారు అనర్హత వేటు నుంచి తప్పించుకోలేరని తెలిపారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని.. ఈరోజు ఓటమి రేపటి గెలుపుకు నాంది పలుకుతుందని, అదేవిధంగా తాము వాస్తవంగా ఓడిపోయినప్పటికీ.. నైతికంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని పేర్కొన్నారు. విప్పు ఉల్లంఘించిన కార్పొరేటర్లపై వైసీపీ కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోబోతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో వైసీపీ ప్రజల పక్షాన నిలబడి.. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు.. అమలు దిశగా ప్రజలతో కలిసి పోరాటాలు సాగిస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## 'సూర్య' క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన రూరల్ సీఐ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్ సీఐ వేణు.. నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. నేటి దినపత్రిక సూర్య ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమ, అభివృద్ధి కోసం అధికారులకు తెలియజేస్తున్న పత్రిక నేటి దినపత్రిక సూర్య భవిష్యత్తులో ఈ పత్రిక అగ్రస్థాయిలో ఉండాలని కోరుకున్నారు.

# జిల్లా రైతులకు న్యాయం చేయాలి : మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా రైతులు మద్దతు ధర కోల్పోయి ధాన్యాన్ని నష్టానికి తెగనమ్ముకుంటున్న అధికారులురైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యానికి అర్థం పడుతుందని అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నెల్లూరు జిల్లా పౌర సరఫరాల సంస్థ అసిస్టెంట్ మేనేజర్ సురేంద్రకు బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ.. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర 19750 రూపాయలు ఉండగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రైతాంగం 16వేల రూపాయలకు ధాన్యాన్ని తెగనమ్ముకుంటున్నారు. నెల్లూరు జిల్లాలో వ్యవసాయ కోతల సీజన్ ప్రారంభమైన ఇప్పటివరకు సంబంధిత అధికారులు రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారుల బాట పట్టారు. నెల్లూరు జిల్లాలో గత వారం నుండి వరి కోతల ప్రారంభమయ్యాయి. తమ పంటను బిపిటి 16వేల రూపాయలకు కేఎన్‌ఎం 17వేల రూపాయలకు విక్రయించుకుంటున్నారు. కొంత మంది మిల్లర్లు తేమతో సంబంధం లేకుండా 18 వేల రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సీజన్లో వ్యవసాయ పెట్టుబడులు రైతులు అధికంగా పెట్టారు. దిగుబడి కూడా గతంలో కంటే తక్కువగా వస్తూ ఉంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే రైతులు వ్యవసాయం అంటే భయపడే పరిస్థితి ఉంది. మరో 10-15 రోజుల్లో జిల్లాలో ధాన్యం కోతలు ముమ్మరంగా జరుగనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ నిర్లక్ష్యం వహించింది. కనీసం మిల్లర్ల -రైతుల సమావేశం నిర్వహించి వాస్తవ సమస్యను అర్థం చేసుకోలేదు. రైతు ప్రయోజనాలు కాపాడటం కోసం యుద్ధ ప్రాతిపదికన రైతు సేవ కేంద్రాలు ఏర్పాటు చేసి రైతన్నలను ఆదుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీలిచంటి లక్ష్మీనారాయణ మునిసురేష్ రాజేంద్రకృష్ణ చైతన్యలు పాల్గొన్నారు.

# సర్వే రిపోర్ట్ లేకుండా సంతకాలు పెట్టడానికి లేదు

## గ్రామ రెవెన్యూ అధికారులకు ఉప తాసిల్దార్ ప్రదీప్ ఆదేశం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రిజిస్ట్రేషన్ కార్యకలాపాలకు సంబంధించి ప్రజల నుండి వచ్చే అర్జీలు పరిశీలిస్తూ సర్టిఫికెట్లు ఇవ్వాల్సినప్పుడు మండల భూమి కొలతల శాఖ అధికారుల రిపోర్టు లేకుండా గ్రామ రెవెన్యూ అధికారులు సంతకాలు పెట్టకూడదని ఈ విషయంలో కఠినంగా ఉంటామని మండల డిప్యూటీ తాసిల్దారు ప్రదీప్ అన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో ఆయన గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం జరిపారు. డాక్యుమెంట్ రైటర్లు గ్రామ రెవెన్యూ అధికారులను మధ్యపెట్టి రిజిస్ట్రేషన్ కోసం అడ్డదిడ్డంగా సంతకాలు పెట్టించుకుంటున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఉప తాసిల్దార్ మాట్లాడారు. నిషేధిత భూముల జాబితాను పరిశీలిస్తూ సంతకాలు పెట్టాలి తప్ప ఇష్టానుసారంగా చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. ప్రాపర్టీకి సంబంధించిన వ్యక్తులు తెచ్చేటువంటి కాగితాల్లోని సర్వే నెంబర్లకు అధికారులు వేసే నెంబర్ కు పొంతన లేకుండా ఉందని విమర్శలు వస్తున్న సందర్భంలో మండల సర్వే రిపోర్టు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఉప తాసిల్దార్ సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## యువత ఆర్థిక ఉన్నతికి చేపట్టాల్సిన చర్యలను అమలు పరచండి : కమిషనర్ సూర్య తేజ




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో నివసిస్తున్న యువతకు ఆర్థికపరమైన ఉన్నతిని చేకూర్చేలా తీసుకోవాల్సిన చర్యలపై విశ్లేషించి, ఉన్నత స్థాయి అవకాశాలను అమలుపరిచేలా పరిశీలించాలని కమిషనర్ సూర్యతేజ అధికారులకు సూచించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)ల సంయుక్త ఆధ్వర్యంలో సి-క్లాప్ (సిటీ లైవ్లీ హుడ్ యాక్షన్ ప్లాన్) సమీక్షా సమావేశాన్ని సోమవారం కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువతలో నైపుణ్య అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు వివిధ రంగాలలో వారికి అందించవలసిన శిక్షణ తదితర అంశాలపై యాక్షన్ ప్లాన్ టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు చర్చించారు. యాక్షన్ ప్లాన్ కమిటీ నిర్దేశించిన వివిధ అంశాలను అమలుపరిచే అవకాశాలను పరిశీలించి, వీలున్నంత త్వరగా ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు పరచాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ షాబుద్దీన్, మెప్మా పీడీ రాధమ్మ, టాస్క్ ఫోర్ కమిటీ సభ్యులు ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, డిప్యూటీసిటీ ప్లానర్ పద్మజ, బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ శామ్యూల్, లేబర్ డిపార్ట్మెంట్ అనిల్ కుమార్, మెప్మా పీడీ మాధవి, ఎన్జీఓ మదన్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలు




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో సందర్భంగా వీఆర్‌సి గ్రౌండ్లో జరుగుతున్న బహిరంగ సభకు నెల్లూరు రూరల్ మండలం నుండి పాత వెల్లంటి, కొత్తవెల్లంటి, సౌత్ మోపూర్, కందమూరు సజాపురం, ములుమూడి దేవరపాలెం పొట్టే పాలెం, దొంతా మాదరాజగూడూర్ గ్రామాల నుండి 250 బైకులతో కలసి 300 మంది కామ్రేడ్స్‌తో ప్రదర్శనగా వీఆర్సీ గ్రౌండ్లో జరుగుతున్న బహిరంగ సభకు వచ్చి ఈ యొక్క బహిరంగ సభను జయప్రదం చేయడం జరిగింది. ఈ ప్రదర్శనను సీనియర్ నాయకులు పొట్టీపాలెం చంద్రమౌళి జండా వూపిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి పి.జనార్ధన్, సీనియర్ నాయకులు ముత్యాల నాగయ్య, పల్లవరపు చెంచయ్య, పి.ప్రభాకర్, ఎస్కె అబ్దుల్లా. అట్ల అనిల్, కట్టా శ్రీనివాసులు, ఎడవల్లి రమణయ్య, వి.వెంకట రమణయ్య, ఎం పుల్లయ్య, జే.సందీప్, గుంతి నాగరాజు, వెంకయ్య, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదోళ్ల కంటి వెలుగు.. డాక్టర్ మంచికంటి



**కావలి, మేజర్‌న్యూస్ :** డాక్టర్ మంచికంటి రామస్వామి జన్మ దినోత్సవ వేడుకలు పట్టణంతోపాటు పలు ప్రాంతాలలో సోమవారం ఘనంగా జరిగాయి. వైద్యంతోపాటు పేద ప్రజలకు సామాజిక సేవలు అందించడంలో అన్ని వేళలా ముందుండే ఆయనంటే తెలియని వారెవరూ వుండరేమో.. నెల్లూరు జిల్లాలో కరోన సమయంలో ఉదారంగా అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించి ఎంతోమందికి సంజీవినిగా అభయహస్తం అందించారు. ఇతర జిల్లాల నించి సైతం రామస్వామి వైద్యశాలకు వచ్చారంటే అతిశయోక్తి కాదు. ఇదే క్రమంలో పేద విద్యార్థులకు ఎముక లేని చేయి మాదిరి ఇతోధికంగా సాయమందించారు. పలు స్వచ్ఛంద సంస్థలలో సభ్యునిగా నీడ లేని వృద్ధ నిరుపేదలకు ఇళ్ళు కూడా నిర్మించి ఉపాధికి దారి చూపిన ఉదారవాదిడాక్టర్. రామస్వామి పేద రోగులకు ఉన్న లేకున్నా తన వైద్య శాలలో చేర్చుకుని స్వస్థత చేకూర్చి పంపడం వారి ప్రత్యేకత. ఇంతటి ఔదార్యం కలిగిన డాక్టర్ జన్మదినోత్సవాన్ని ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించుకోవడం విశేషం. ఈ సంధర్భంగా డాక్టర్ రామస్వామి 'సూర్య ప్రతినిధి'తో మాట్లాడుతూ.. మానవసేవే మధవ సేవ అన్ననాడుడిని తాను నమ్ముతానని తెలిపారు. దేవుడిచ్చిన శక్తిలో తన వంతు సాయం చేస్తున్నట్లు అది తన కనీస ధర్మాంగా భావిస్తున్నట్టు వివరించారు.

## ఆక్రమణలపై అధికారులు చట్టపరమైన చర్యలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డుకు రెండువైపులా వెలసి ఉన్న ఆక్రమణలపై ప్రభుత్వ శాఖ అధికారులు చట్టపరమైన చర్యలకు దిగారు. బ్రహ్మదేవి సెంటర్ నుండి రోడ్డుకు రెండువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించాలంటూ లోకాయుక్తకు ఫిర్యాదు వెళ్ళగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు శాఖల అధికారులు గ్రామానికి వచ్చారు. సోమవారం పంచాయ తీరాజ్ శాఖ, రెవిన్యూ, రోడ్లు భవనాలు శాఖ అధికారులు ఆక్రమణలపై చర్యలు తీసుకున్నారు. కొలతలు వేసి ఆక్రమణచోట మార్కింగ్ వేశారు. దీంతో అధికారులకు గ్రామస్తులకు మధ్య కొంతసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ధ్రువపత్రాల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం దివ్యాంగ పింఛన్లు పొందుతున్న లబ్దిదారుల ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నెల్లూరు వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్న సీఎన్ రాజు లబ్దిదారుల ధ్రువపత్రాలను పరిశీలించి వైద్య పరీక్షలు నిర్వహిం చారు.. వారంలో మూడు రోజులపాటు రోజుకు 50 మంది లబ్దిదారుల చొప్పున ధ్రువపత్రాలు పరిశీలించడం జరు గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పాజీ, ఏపీఎం ఖాజారంతుల్లా, డిజిటల్ అసిస్టెంట్ అబ్దుల్ అహమద్, జూనియర్ సహాయకులు సరస్వతి, జబివుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యలతో వ్యక్తి ఆత్మహత్య

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దుర్గంపల్లిలో ఆనారోగ్యంతో బాధపడుతూ ఓ వృద్ధుడు పురుగుముందు సేవించి ఆత్మహత్య చేసుకొన్న సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సింగనబోయిన చినచెన్నయ్య(65) గత మూడేళ్లుగా ఆనారోగ్యంతో బాధపడ తున్నాడు. ఈ తరుణంలో ఇంట్లో వంగ చెట్లకు కొట్టేందుకు తెచ్చిన పురుగు మందును బాత్రూంలో సేవించి అపస్మారకస్థితిలో పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృత్యువాతపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐకర్నాటి ఇంద్రసేనా రెడ్డి సోమవారం తెలిపారు.

# ఎస్ఈఐఎల్ ఎనర్జీకి ప్రతిష్టాత్మకమైన 4 బీబీఎస్ అవార్డులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విద్యుత్ ఉత్పత్తి రంగంలో ప్రత్యేకంగా ఉన్నటువంటి ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌కు ప్రతిష్టాత్మకమైనటువంటి నాలుగు బిబిఎస్ అవార్డులు వచ్చాయి. (ఫోరమ్ ఆఫ్ బిహేవియరల్ సేఫ్టీ) ఈ విషయాన్ని ప్రాజెక్ట్ యాజమాన్యం సోమవారం తెలిపింది. ఐఐఎం ముంబైతో సంయుక్తంగా నిర్వహించిన 9వ వార్షిక జాతీయ బీబీఎస్ కాన్ఫరెన్స్‌లో అవార్డులను ప్రదానం చేశారు. వరుసగా రెండవ సంవత్సరం 'ప్లాటినం బెంచ్‌మార్కింగ్ అవార్డును ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ గెలుచుకుంది. బీబీఎస్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసినందుకు విద్యుత్ రంగంలో అద్భుతమైన కృషికి గుర్తింపు కలిగిస్తూ కంపెనీ సీఈఓ రాఘవ్ త్రివేదికి 'లీడర్‌షిప్ అవార్డు' అందజేసారు. సీఈవో పర్యవేక్షణలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ భద్రతాపరమైన సంస్కృతిని పెంపొందిస్తూ, అదేవిధంగా గణనీయంగా పురోగతిని సాధించింది. కంపెనీ యొక్క భద్రతా కార్యక్రమాలకు అసాధారణమైన సహకారాన్ని అందించినందుకు ఆపరేషన్స్ ఏజీఎం నిజి జేమ్స్, ఆపరేషన్స్ సీనియర్ ఇంజనీర్ వెంకట



రామ్‌జీ ఉత్తమ బీబీఎస్ అవార్డులను తీసుకోవడం జరిగింది. వరుసగా రెండవ సంవత్సరంలో బీబీఎస్ ప్లాటినం బెంచ్‌మార్కింగ్ అవార్డును తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని సీఈఓ అన్నారు. భద్రతా శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రాజెక్టు యాజమాన్యంతోపాటు ఉద్యోగస్తుల బృందం నిరంతరం నిర్విరామంగా చేసిన కృషి అవార్డులు వచ్చినాయి అన్నారు. ప్రాజెక్టు వైపు నుండి శూన్య హాని లక్ష్యానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ప్రాజెక్టు కార్యకలాపాల యొక్క అన్ని అంశాలలో శ్రేష్ఠత కోసం ప్రయత్ని స్తూనే ఉంటామని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక గుర్తింపు నెల్లూరులోని సూపర్ క్రిటికల్ పవర్ జనరేషన్ కాంప్లెక్స్‌లో బిహేవియర్ బేస్డ్ సేఫ్టీ పద్ధతులను అమలు చేయడంలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ యొక్క తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం అన్నారు. జీరో హార్మ్ లక్ష్యం కోసం కంపెనీ యొక్క నిబద్ధత విశేషమైన ఫలితాలను ఇచ్చిందని సీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాకు న్యాయం చేయాలి : ధోని పూడి కోటేశ్వరరావు




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** పీఎంఈజీపీ పథకం ద్వారా కెనరా బ్యాంకులో 10 లక్షల రూపాయలు క్యాటరింగ్ వ్యాపారం సాగిస్తున్నాను.. అందులో పెద్ది మెట్ల జయమ్మ వారి కుటుంబ సభ్యులు క్యాటరింగ్, హాయిరర్స్ ఫర్నిచర్ బంకు నిత్యంలో దొంగిలించారు. దీనిపై వేదయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఐదో నగరం కంప్లైంట్ చేసిన పోలీసులు ఓట్లు తేల్చుకోనని చెప్తున్నారు. కేసు వాపస్ చేశారు. దీని విషయమై జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌కి కంప్లైంట్ చేశాను. నేను తెలుగుదేశం పార్టీ చేనేత విభాగం జిల్లా ప్రచార కార్యదర్శి ఆయన స్పందించలేదు 1950 సర్వే నెంబరు నెల్లూరు బిట్ వన్ సంజీవ్ గాంధీ నగర్ పెద్దిమట్ల జయమ్మనే ఆమె వాళ్ళ కుటుంబ సభ్యులు ఒక దొంగ ముఠాగా తయారయ్యి తాసిల్దారు సంతకాన్ని ఫోర్జరీ చేసి మాకు తహసిల్దార్ ఇచ్చారు. 33 అంకణాలు పట్టా మంజూరు చేశారని తెలిపారు. దానికి సమాచార హక్కు చట్టం మీద తహసిల్దారుని ఎవరైనా అడగ్గా అప్పటి భక్తుల రెడ్డి ఇది ప్రైవేట్ ల్యాండ్ 33 అంకణాలు పట్టా ఎవరికీ మంజూరు చేయలేదని సమాచారం ఇచ్చారు. దీనిపై ఇప్పుడు తహసిల్దారు చర్యలు తీసుకునే దానికి వెనక్కి దెంగుతున్నారు. జిల్లా కలెక్టర్‌కి, ఆర్డీవోకి తహసిల్దార్‌కి ఎంతమందికి ఫిర్యాదు చేసిన, పరిధిలోని పోలీస్ స్టేషన్కు పట్టించుకునేవారు లేరు ఎన్నో అర్జీలు ఇచ్చాం 2017 నుంచి ఇప్పటికి సివిల్ గాని క్రిమినల్ కేసులు గాని ఈ పెద్దిమెట్ల గేమ్ ఏమైనా 15 కేసులు వరకు ఉన్నాయి. పెళ్లిమట్ల జయమ్మకు సపోర్టుగా పెద్ద పెద్ద బడా బాబులు రేఖ మెన్షన్ చేస్తూ పోలీసులకి పోలీసులు అడ్డుపడుతూ డబ్బుకు లొంగిపోయి తప్పుడు రిపోర్టులు తప్పుడు రిపోర్ట్ ఇచ్చారు. ఇప్పటికైనా న్యాయం జరుగుతుందని నా పర్నిచర్ సామాన్లు గాని ఇప్పించడం నాలుగు లక్షల రూపాయలు నష్టపరిచారు లేదా వాళ్ళ మీద క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయవలెను కోరుకుంటూ ప్రార్థిస్తున్నాను.

# వసంత పంచమి సరస్వతీ దేవి కృపాకటాక్షం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** వసంత పంచమి పురస్కరించుకొని సోమవారం ఉదయం 10 గంటలకు మూలాపేట శివాలయం ప్రాంగణంలో వెలసియున్న సరస్వతి దేవి గుడిలో విశేష పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేయడం జరిగిందని, అనంతరం పిల్లలందరికీ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బీజేపీ ఓబీసీ కోస్తాంధ్ర రాష్ట్ర జోనల్ ఇన్‌చార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సరస్వతీదేవి అమ్మవారి కృపా కటాక్షాలు నగర ప్రజలందరికీ ఉండాలని తద్వారా అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించాలని దానికి అమ్మవారి కృపా కటాక్షాలు తప్పనిసరి అని ఆయన అన్నారు. అలాగే వందలాదిమంది చిన్నారులు అక్షరాభ్యాసం చేయడంతో వారికి వారి తల్లిదండ్రులకు బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో నైతిక విలువలతో భక్తి శ్రద్ధలతో ఎంతటి కష్టతరమైన పనినైనా దిగ్విజయంగా పూర్తి చేయొచ్చని అందుకు కావాల్సిందల్లా అమ్మవారిపై పూర్తి నమ్మకం అన్నారు తాము గత నాలుగు సంవత్సరాలుగా కుటుంబ సమేతంగా అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రసాదాలను పంపిణీ చేయడం విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు తదితర విద్యాసామగ్రిని ఉంచడం



చాలా సంతోషంగా ఉందని ముందు ముందు కూడా అమ్మవారి ఆజ్ఞతో ఇంకా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేసే భాగ్యాన్ని ఆమె కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తిరకాల వేణుగోపాల్ గౌడ్, నాయకులు వై.బాలకృష్ణ, పి.రఘురాం గౌడ్, సాయి, కుటుంబ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.

## సహకార సిబ్బందికి సర్టిఫికెట్లు పంపిణీ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు, తిరుపతి జిల్లాల నందలి ప్రాథమిక వ్యవసాయ సహకార సిబ్బందికి కృషి విజ్ఞాన కేంద్రం నందు సోమవారం న్యూట్రిషన్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ తరగతులలో రక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను జిల్లా సహకార శాఖ అధికారి బి.గుర్రప్ప అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఏసీఎస్ సంఘాల ముఖ్య ఉద్దేశం సజ్జ రైతులకు ఎరువుల పంపిణీ, సంగం ఎరువుల వ్యాపారం చేయాలంటే లైసెన్స్‌కు, సంఘంకు ఈ సర్టిఫికెట్ అవసరమన్నారు. సర్టిఫికెట్ పొందిన సంఘాల సిబ్బంది వెంటనే ఎరువుల లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వరి ధాన్యం సేకరణకు దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శివ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణను తొలగించిన సీఐ



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసి ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం పరిధిలోని జొన్నవాడ రేవు వద్ద దేవస్థానంకు చెందిన స్థలంను కొందరు వ్యక్తులు ఆక్రమించి సదరు స్థలం నందు నిర్మాణాలు చేపట్టుచున్నారని తెలిసి ఆక్రమణకు గురి కాకుండా ఉండేందుకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి సోమవారం ఉదయం నెల్లూరు రూరల్ సీఐ వేణు కి ఫిర్యాదు చేశారు. సీఐ వెంటనే స్పందించి వారి సిబ్బంది తో జొన్నవాడ రేవు వద్ద ఆక్రమణను తొలగించగా, దేవస్థాన సిబ్బంది సదరు స్థలం నందు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

## రంగనాథ స్వామి వారికి సప్త వాహన సేవలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు ఫిబ్రవరి 4వ తేదీ మంగళవారం రోజున రథ సప్తమి సందర్భంగా శ్రీ రంగనాథ స్వామికి సప్త వాహన సేవలు నిర్వహించబడునని, పై కార్యక్రమంలో భాగంగా ఉదయం 6 గంటలకు సూర్యప్రభ, 9.30 గంటలకు గరుడసేవ, 10.30 గంటలకు సింహవాహనం, 11.30 గంటలకు హంసవాహనం, మధ్యాహ్నం 1 గంటకు తిరుమంజనం, 3.30 గంటలకు బంగారు తిరుచ్చి, సాయంత్రం 4.30 గంటలకు పెద్ద శేషవాహనం, రాత్రి 7.00 గంటలకు చంద్రప్రభ వాహనం అత్యంత వైభవముగా జరుగును అని కావున భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి వారు తెలిపారు.

## కాలువ నిర్మాణ పనుల ప్రారంభం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సమీపంలో నూతన మురుగు కాలువ నిర్మాణ పనులను గురువారం ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆ ప్రాంతంలో మురుగు కాలువ లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారన్నారు. దీంతో సమస్యను సర్పంచ్ సా మ్రాజ్యం, ఉప సర్పంచ్ ముర్తుజా ఎంపీపీ మూలె పద్మజ దృష్టికి తీసుకెళ్లడంతో కాలువ నిర్మాణానికి మండల పరిషత్ నిధుల నుంచి రూ.3లక్షల నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించామన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు, నాయకులు ఎంఏ రియాజ్, ఉప్పుటూరి శ్రీనివాసులు, హరి, యస్థాన్, ఖాదర్బాషా, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణం



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం పడుగుపాడు గ్రామపంచాయతీ విన్నకోట వారి వీధి నందు మండల ప్రజా పరిషత్ నిధుల నుండి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సహకారంతో పడుగుపాడు టీడీపీ నాయకులు విన్నకోట రాఖీ సీసీ రోడ్ నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జెట్టి మదన్‌రెడ్డి, దారపనేని శ్రీనివాసులు నాయుడు విచ్చేసి సిమెంట్ రోడ్డు కు పూజ కార్యక్రమాన్ని నిర్వహించి సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం నాయకు లు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సహకా రంతో పడుగుపాడువిన్నకోట వారి వీధి నందు సీసీ రోడ్ నిర్మించుకోవడం జరిగిందని, అదే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళుతున్నటువంటి మన ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, రాబోవు రోజుల్లో రాష్ట్రంలో కోవూరు నియోజక వర్గాన్ని అభివృద్ధి దిశగా మొదటి స్థానంలో నిలబెడతారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు విన్న కోట రాఖీ, షేక్ ఫిరోజ్, సాయి, మాజీ ఎంపిటిసి గోడ సమాధానం, నాయకులు పాల్గొన్నారు.

# బాలుర ఉన్నత పాఠశాలకు పారితోషకం అందజేత



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** 2024 సంవత్సరానికి గాను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా ఎంపికైన ఏవి సుధాకర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తిదాయక సందేశంతో తనకు ప్రభుత్వం వారు అందజేసిన 20వేల రూపాయల చెక్కును, తన సొంత నిధి నుండి పదివేల రూపాయలను కలిపి మొత్తం 30వేల రూపాయలను సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని గౌరవ మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా విద్యా కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులకి అందజేశారు. ఈ సందర్భంగా ఏవి సుధాకర్ మాట్లాడుతూ.. తన తల్లి అత్తివరం వెంకమ్మ జ్ఞాపకార్థం ఈ 30వేల రూపాయల శాశ్వత నిధికి వచ్చే వడ్డీతో సుమారు (2వేల రూపాయలు) బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి ప్రతి ఏడాది ఆగస్టు 15వ తేదీన నగదు ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. పారితోషకం అందించడం పట్ల సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సుధాకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బోగోలు భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సనత్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ ధనలక్ష్మి, వైస్ చైర్మన్ హసీనా, ఉపాధ్యాయులు రాజ్ కుమార్, కమిటీ సభ్యులు శ్రీనివాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి స్కూల్‌లో వసంత పంచమి కార్యక్రమం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యామందిర్‌లో వసంత పంచమి కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణ మంతా రంగురంగుల ముగ్గులతో అలంకరిం చారు. వేద పండితుల ఆధ్వర్యంలో సరస్వతి దేవికు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదా లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్తగా 65 మంది పిల్లలు అడ్మిషన్స్ పొందినట్లు కరస్పాం డెంట్ చైతన్య కుమార్‌రెడ్డి అన్నారు. కొత్తగా చేరిన పసి పిల్లలకు వేద పండితులు బీజాక్షరాలు దిద్దించారు. అనంతరం విద్యా ర్థులను ఆశీర్వ దించారు. సరస్వతీ దేవి కటా క్షంతో విద్యారం గంలో రాణించాలన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చైతన్య కుమార్‌రెడ్డి మాట్లాడు తూ.. తమ స్కూల్‌లో ప్రతి ఏడాది అక్షరాభ్యాస కార్యక్రమం వసంత పంచమి కార్యక్రమం నిర్వ హించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఎంద రో తల్లిదండ్రులు తమ చిన్నారులతో కలిసి ఈ పూజలో పాల్గొని సరస్వతీదేవి ఆశీస్సులు పొందు తారన్నారు. ప్రతి ఏడాది కార్యక్రమాన్ని విజయ వంతం చేస్తున్న తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడుకొండలు, ఉపాధ్యాయులు, బోధనేతరసిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డాక్టర్ రామస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అమర



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ప్రముఖ వైద్యులు పేదల పాలిట పెన్నిధి ఆపదలో ఉన్నవారికి నేనున్నాను అంటూ భరోసా కల్పించి సహాయం చేసే మహోన్నత వ్యక్తి మంచి మనసు, వ్యక్తిత్వం గల డాక్టర్ రామస్వామికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖ నాయకులు అమర యాదగిరి సుబ్బరాయుడు గుప్త. ఆయన మాట్లాడుతూ.. నిండు నూరేళ్ల పేద ప్రజల, దేవుని ఆశీస్సులు ఉన్న వ్యక్తి మీరు ఇంకా ఎంతో మందికి వైద్య సహాయం మీ ద్వారా అందించాలని అలాగే విద్యాదాత కూడా అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం శాలువాతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

## అక్రమ ఇసుక దందాలపై తహసిల్దార్‌కు ఫిర్యాదు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ ఇందుకూరుపేట మండలం పరిధిలోని పల్లిపాడు గ్రామం ఇసుక రిచ్ నుండి అక్రమంగా ఇసుక దందాలపై బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మండల కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్‌కు దువ్వూరు రామ్మోహన్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మిషనరీ ద్వారా రిచ్ నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని భావితరాలకు ఇసుకంటే ఏందో తెలియపరిచే రోజులు వస్తాయని, ఇదేవిధంగా తరలిస్తే భూగర్భ జలాలు అంతరించిపోతాయని మీడియా ముందు వాపోయారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీష్ రెడ్డి, వెంకట్రావు, శివప్రసాద్, అనిల్ కుమార్, వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన్నవ ఆశ్రిత చౌదరి జన్మదిన సందర్భంగా అన్నదానం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మనుమరాలు ఆశ్రిత చౌదరి పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఒకరోజు అన్నా క్యాంటీన్‌లో సుమారు 500 మందికి పైగా అన్నదానానికి విరాళాన్ని అందించారు. కావలి పట్టణంలో మన్నవ కుటుంబ సభ్యులు ప్రజలకు సేవ చేయడంలో ముందుంటారు. అంతేకాకుండా కరోనా కష్టకాలంలో అనేకమంది నిరాశ్రయులైన పేద గిరిజనులకు తన వంతుగా సహాయ సహకారాలు అందించారు. అలాగే వారి సతీమణి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు కొంత నగదు బహుమానం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ద్వారా అందించడం అందరికీ తెలిసిన విషయమే, ఈ కుటుంబం పేద ప్రజల ఆదర అభిమానాలు పొందగోరుచున్నారు. వీరిని దేవుడు ఎల్లప్పుడూ.. దీవించాలని పేద ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.

## మండల సమైక్య శిక్షణ కార్యక్రమాలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సమైక్య శిక్షణ కార్యక్రమాలు భాగంగా కమ్యూనిటీ బెస్ట్ ఆర్గనైజేషన్ యొక్క పాలన, నాయకత్వంపై ఎమ్మెస్, ఈసీ సభ్యులకు సీసీలకు, ఈవోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సీబీఓని ఎలా నిర్వహించాలి సమావేశాల నిర్వహణ బైలాల యొక్క విశిష్టత కలిగి ఉండాలని సీసీలు వివో ఏల యొక్క విధులు బాధ్యతలపై అలాగే సంఘాలు, గ్రామ సంఘాల్లోనూ పుస్తక నిర్వహణ ఆన్‌లైన్ నందు డేటా నమోదు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎన్ఆర్ఎల్ఎం ద్వారా అమలు చేయాలి. పథకాల గురించి మండలంలోని 49 గ్రామ సంఘాల్లోని మండల సమైక్య ఈసీ సభ్యులకు సీసీలకు వివోఏలకు మండల సమాఖ్య రెండు రోజులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని సైదాపురం మండల ఏపీఎం ఎం.చంద్రశేఖర్ తెలిపారు.

# ప్రజాసమస్యలకు ప్రాధాన్యతాక్రమంలో పరిష్కారం : ఆర్డీవో పావని

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలనుండి అందే అర్జీల్లోని సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. ఆమె సోమవారం తమ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహించారు. వివిద మండలాలనుండి, ఆత్మకూరు పట్టణంనుండి వచ్చిన ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. స్తానిక 13వ వార్డులో రెండునెలలుగా రేషన్ సరుకుల పంపిణీ చేయడంలేదంటూ పలువురు మహిళలు ఆర్డీవోకు అర్జీ ఇచ్చి సమస్యను వివరించారు. వెంటనే సంబందిత అధికారులకు ఆర్డీవో ఫోన్‌చేసి సమస్యను తెలిపి సాయంత్రంలోగా 13వవార్డులో ప్రజలకు సరుకులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రజలనుండి అర్జీలు స్వీకరించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్న ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజలనుండి ఇచ్చే అర్జీలకు అధిక ప్రాదాన్యత ఉంటుందన్నారు. ఈ అర్జీలను ప్రత్యేకంగా నమోదు చేస్తామని, అర్జీలకు చట్టబద్ధత



ఉంటుందని, సంబంధిత అధికారులకు పంపుతామన్నారు. రికార్డుల ఆధారంగా, వ్యక్తిగత విచారణ ద్వారా అధికారులు పరిశీలించి సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో పావని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కార వేదిక ప్రతిసోమవారం నిర్వహించేలా నిర్ణయించిందన్నారు. ఆమేరకు తాము వేదికను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక డిప్యుటి తహశిల్దారు స్వరూప్, సిడిపివో పి.సునీలత, మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, సాంఘికసంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు సహకారంతో దగదర్తి మండల అభివృద్ధి సాధ్యం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో రెవెన్యూ కార్యాలయం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజలు అధిక సంఖ్యలో వారి వారి సమస్యలపై కార్యాలయాలకు హాజరయ్యారు. వారి సమస్యలను తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలే పార్టీ సుబ్బానాయుడు చొరవ తీసుకొని మండల రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయంలో జరిగే టెలికాన్ఫరెన్స్‌కు హాజరై అధికారులతో హెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. రెవెన్యూపరమైన సమస్యలు పట్టా పాస్ పుస్తకాలు, అడంగల్ కాపీలు వంటి వాటిపై తక్షణమే సహాయక చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద పనులు చేపట్టి దగదర్తి మండలంలో అభివృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు. అంతేకాకుండా గ్రీవెన్స్ డేలో హాజరైన ప్రతి అర్జీదారునికి వారి గృహము నందు భోజన ఏర్పాట్లను చేసి వారితో కలిసి కూడా భోజనం చేయడం, అక్కడికి వచ్చిన అర్జీదారుల్లో వీరు ప్రజలకు చేస్తున్న సర్వీస్ని, భోజనాలు ఏర్పాటు చేస్తున్న వారి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నువ్వురుపాడు పాఠశాల విలీన..

# ప్రతిపాదన విరమించుకోవాలి

### ఆర్డీవోకు గ్రామస్థుల విన్నపం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని నువ్వురుపాడులో ఉన్న ప్రాథమిక పాఠశాలను అశ్వనీపురంలోని పాఠశాలలో విలీనం చేసే ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకోవాలని రామస్థులు కోరారు. ఈమేరకు సోమవారం వారంతా స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావనికి, తహశిల్దారు, ఎంయివోలకు వినతిపత్రాలు అందజేశారు. తమ గ్రామానికి అశ్వనీపురం గ్రామం నాలుగుకిలోమీటర్ల దూరంలో ఉందని, పొలాల మద్య వెళ్ళాల్సి ఉంటుందని, చిన్నపిల్లలు ఆ గ్రామానికి వెళ్ళడం అత్యంత ఇబ్బందికరంగా, ఆందోళనకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. నువ్వురుపాడు గ్రామం పంచాయతీ కేంద్రంగా, రెవిన్యూగ్రామంగా, సచివాలయ కేంద్రంగా కొనసాగుతుందన్నారు. తమ గ్రామ మజరాగ్రామం అశ్వనీపురం అని వారు ఆర్డీవోకు వివరించారు. పాఠశాలను అశ్వనీపురం పాఠశాలలో విలీనం చేస్తే పేదవర్గాల పిల్లలు ప్రవేటు స్కూళ్ళకు పంపలేక డ్రాపవుట్స్‌గా మారగలరని వారు పేర్కొన్నారు. తమ విన్నపాని&, ఇబ్బందిని ప్రభుత్వం పరిశీలించి విలీన ప్రతిపాదనను విరమించుకోవాలని వారు కోరారు. ఆర్డీవో పావని వారితో మాట్లాడుతూ.. ప్రభుత్వం మంచి ఆలోచనతో విద్యావ్యవస్థను మరింతమెరుగుపరచాలన్న లక్ష్యంగా ప్రతిపాదనలు చేస్తుందని,



నాలుగుకిలోమీటర్ల దూరం ఉంటే రవాణాకు నగదు చెల్లించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కాగా గ్రామస్థుల అభ్యరన్ధనను తనవంతుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళతానని ఆర్డీవో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నువ్వురుపాడుకు చెందిన దేవరపాటి శ్రీనివాసులు, దేవరపాటి మహేష్, పలువురు గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రథ సప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు నేడు రథ సప్తమి పండుగ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు ఉదయం 8.30 గంటలకు శ్రీ సూర్యప్రభ వాహన ఉత్సవం, రాత్రి 8.30 గంటలకు చంద్ర ప్రభ వాహన ఉత్సవం. సూర్య ప్రభ వాహన ఉత్సవానికి ఉభయకర్తలుగా హైదరాబాద్ వాస్తవ్యులు గ్రీన్ సిటీ ఆఫ్ హైదరాబాద్ కంపెనీస్ వారు కొండ్రాజు సుబ్బరాజు, వారి సతీమణి వెంకటరమణమ్మ వ్యవహరిస్తున్నారు. కావున భక్తుల కొరకు ఉదయం 9:00 నుండి 10:30 గంటల వరకు ప్రవచనకర్త డా.కోగంటి వేణుగోపాలకృష్ణమాచార్యులుచే ఆదిత్య హృదయం ప్రవచనం కార్యక్రమం. రాత్రి చంద్రప్రభ వాహన ఉత్సవానికి ఉభయకర్తలుగా కావలి వాస్తవ్యులు చేరెడ్డి వెంకటే శ్వర్లు రెడ్డి, సతీమణి పద్మావతి, చేరెడ్డి వెంకట్రామి రెడ్డి, సతీమణి తిరు పతమ్మ, చేరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వారి సతీమణి వనజాక్షి వ్యవహ రించెదరు. కావున భక్తులు, ప్రజలు అందరూ విచ్చేసి స్వామి వారి సూర్య ప్రభ వాహన ఉత్సవం, చంద్రప్రభ వాహన ఉత్సవాలు నందు పాల్గొని స్వామి వారి కృపా కటాక్షములు స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పరికరాలు పంపిణీ చేస్తాం : ఫిజియోథెరపీ రాకేష్



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** వికలాంగ అర్హత ఆధారంగా అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి పరికరాలు పంపిణీ చేస్తామని ఫిజియోథెరపీ రాకేష్, స్తుతిలికా మిశ్రా తెలిపారు. సోమవారం మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట జరిగిన వికలాంగుల క్యాంప్ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో భాస్కర్ ఈఓపీఆర్డీ భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ రాకేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ప్రాంతీయ కేంద్రం వారి ఆధ్వర్యంలో ఈ వికలాంగుల క్యాంపు నిర్వహించడం జరిగిందని, వికలాంగుల అవసరమా ఆధారంగా వారికి ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు, బ్యాటరీ ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపులో 37 మంది పాల్గొని దరఖాస్తు చేసుకున్నారని ఈ దరఖాస్తులను పై అధికారులకు తెలియపరచి త్వరలోనే వారికి పరికరాలను పంపిణీ చేస్తామని తెలిపారు.

## గిరిజనులు, దళితులు ఐదేళ్ల నుండి భూమికోసం

# అధికారుల చుట్టూ తిరుగుతున్న వైనం




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సైదాపురం పంచాయతీ పరిధిలో నివసిస్తున్నటువంటి గిరిజనలు, దళితులు సర్వే నంబర్ 793 భూమిని 37మంది గిరిజనులు, దళితులు గత ఐదేళ్ల క్రితం గద్దల తిప్ప వద్ద ఉన్నటువంటి భూమిలో రాళ్లు చెట్టు మొక్కలు తీసుకొని వర్షాధార పంటలు మినుము, పెసర పంటలు వేసుకుని జీవనం సాగిస్తున్నామని, మాకు ఎక్కడ కనీసం సెంటు భూమి కూడా లేదని దళితులు అయినటువంటి మేము అడ్డగించుకున్న సమయంలో ఆ భూమిపై లీజు కూడా లేవని, ఆ భూమిని మాకు పంటలు వేసుకునుటకు పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు, సైదాపురం తహసిల్దార్‌కు, వీఆర్వోకు అర్జీలు కూడా సమర్పించామని తెలిపారు. మాకు తగిన న్యాయం చేయాలని తహసిల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు.

# మతావిద్వేషాలు రెచ్చగొట్టొద్దు

- ముగిసిన సీపీఎం మహాసభలు
- ఎరుపెక్కిన సింహపురి వీధులు
- నూతన రాష్ట్ర కార్యదర్శిగా వి.శ్రీనివాసరావు
- 49మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీ
- 15 మందితో నూతన కార్యవర్గం
- 5 మందితో కంట్రోల్ మిషన్




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) 27వ రాష్ట్ర మహాసభలకి సోమవారం భారీగా తరలి వచ్చిన ఎర్రదండు. ఆత్మకూరు బస్టాండ్ నుండి వీఆర్సి వరకు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్న ఎర్ర సైనికులు. దక్షిణ భారత కమ్యూనిస్టు నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళులు అర్పించి మహాసభలను ప్రారంభించారు. మహాసభలను అతిరధ మహారధులు హాజరయ్యారు. ఈ మహాసభల్లో నూతన రాష్ట్ర కార్యదర్శిగా వి.శ్రీనివాసరావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ క్రమంలో 49మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. 15మందితో నూతన కార్యదర్శి వర్గాన్ని ఈ కమిటీ ఎన్నుకుంది.దారి పొడవునా సాంస్కృతిక కార్యక్రమాలు విపరీతంగా ఆకట్టుకున్నాయి. మనువాదమా? లౌకిక రాజ్యంగమా? అంటూ మూతికి కుండ, వెనుక తాటాకు కట్టుకొని ప్రదర్శనలో పాల్గొన్నారు.రైతులకు గిట్టుబాట ధర కోరుతూ నిరసన కార్యక్రమం తెలిపారు. అనంతరం సభా వేదికపై వి.శ్రీనివాస రావు ప్రసంగిస్తూ 2020లో చంద్రబాబు నాయుడు పెద్ద పెద్ద ప్రాజెక్టు వద్దని, చిన్న ప్రాజెక్టులతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారని పేర్కొన్నారు. నీటి పారుదల ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొందరు పని గంటల పెంచాలని చెప్తున్నారని, సిఎం చంద్రబాబు ఎక్కువ మంది పిల్లలను కనాలని అని చెప్పడం మహిళలు హక్కులను హరించడమేనని మండిపడ్డారు. పిల్లలను కనాలా లేదా అన్నది మహిళలు ఇష్టమని శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ప్రత్యామ్నాయ విధానాలను ప్రకటించిందని వివరించారు. ప్రజల ఆదాయాలను పెరిగి విధానాలతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవు తుందని పేర్కొన్నారు. చైనా పోటీ పడాలంటే ప్రజలకు కొనుగోలు శక్తి పెంచాలని అప్పుడే పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు. పోలవరం ప్రాంతాల్లో గిరిజన, ఆదివాసి యువతను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అర్హులైన వాళ్లందరికీ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రజా సమస్యలపై కలిసి వచ్చే అన్ని పార్టీలను, ప్రజాతంత్ర వాదులను కలుపుకొని పోరాడుతామని పేర్కొన్నారు. ఈ పోరాటానికి ప్రజల మద్దతు ఇవ్వాలని కోరారు. పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రసంగిస్తూ గతంలో అధికారంలో ఉండి ఐదేళ్లలో రాజధాని కట్టలేని సిఎం చంద్రబాబు ఇప్పుడు కడతామంటే ఎలా నమ్మాలని బివి రాఘవులు ప్రశ్నించారు.ఈ రాష్ట్రానికి ఎక్కువ సంవత్సరాలు సీఎంగా చేసిన చంద్రబాబు నాయుడు అని అన్నారు. 2020 విజన్ అని చెప్పి ఇప్పుడు 2047 అని చెబుతున్నారని పేర్కొన్నారు. నెల్లూరులో నీటిపారుదల ప్రాజెక్టులకు భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధికి త్యాగం చేసే రైతాంగానికి నష్టం చేస్తే చంద్రబాబు నాయుడుకి పతనం తప్పదని పేర్కొన్నారు. బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎంఎ గఫూర్ ప్రసంగిస్తూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షా మతవిద్వేషాలను రెచ్చగొడుతూ దేశాన్ని విభజించాలని చూస్తున్నారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం ప్రకారం ఎవరైనా ఎక్కడైనా ప్రార్థన చేసుకోవచ్చని తెలిపారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం మధ్య విభజన తీసుకొచ్చి జనాల్ని రెచ్చగొడుతూ తమ స్వార్ధ రాజకీయాలను నడుపుతున్నారని మండిపడ్డారు. అన్యాయంగా ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాయని ప్రచారం చేస్తూ వక్ఫ్ భూముల చట్టాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహించారు. మత ఉద్రిక్తతను రెచ్చగొట్టేలా వక్ఫ్ భూముల చట్టాన్ని సవరించారని మండిపడ్డారు. ప్రజా పోరాటాలు వర్ధిల్లాలి అంటూ ర్యాలీకి సంఘీభావంగా న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మూలం రమేష్, పోలిట్ బ్యూరో సభ్యులు బృందకారత్, ఎంఎ బేబీ, బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, కార్యవర్గ సభ్యులు డి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విజయం సాధించిన వైసీపీ

- నీతి అవినీతికి మధ్య జరిగిన ఎన్నిక
- మాజీ మంత్రులు కాకాణి, ప్రసన్న

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్ న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ వైస్ చైర్మన్‌ల ఎన్నిక నీతికి అవినీతి మధ్య జరిగిందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలోని వైసీపీ కార్యాలయంలో కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డితో కలిసి సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుచ్చి నగర పంచాయతీ వైస్ చైర్మన్‌ల ఎన్నికలు టిడిపి కనీసం అభ్యర్థులను నిలబెట్టుకోలేకపోయిందని వారికి బీఫామ్ కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తమ పార్టీ సింబల్ పై గెలిచిన వారిని అధికార పార్టీ తీసుకొని వారిని వైస్ చైర్మన్‌గా గెలిపించుకున్నదని ఇందులో వైసిపి నైతిక విజయం సాధించిందని ఇది టిడిపికి చెంపపెట్టు లాంటిదని అన్నారు. ఎన్నికలు వైసిపి పక్కన నిలబడినటువంటి ఆరు మంది కౌన్సిల ర్లకు భవిష్యత్తులో అండగా ఉంటామని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈ ఆరు మందికి ఉన్నత పదవులను ఇస్తామని తెలిపారు. ప్రసన్న కుమార్ రెడ్డి మీద నమ్మకంతో వైసిపి పార్టీపై ఉన్న ప్రేమతో జగన్మోహన్ రెడ్డి నాయకత్వం కావాలని కోరుకున్న ఈ 6 మంది కౌన్సిలర్లకు నాతోపాటు ప్రసన్నకుమార్ రెడ్డి అండగా ఉంటారని గుర్తు చేశారు. తమ పార్టీ సింబల్‌పై గెలిచి టిడిపికి మద్దతు తెలిపినట్టు కౌన్సిలర్లపై కోర్టుకు వెళతామని తెలిపారు.

**కుటుంబ సభ్యులుగా ఆదరించాము :** వైసీపీ సింబల్‌పై గెలిచిన కౌన్సిలర్లను తమ కుటుంబ సభ్యులకి ఆదరించామని వారికి ఏమీ అన్యా యం చేశామని కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ప్రశ్నించారు. కొందరు ఆర్థిక బలోపేతం కొరకు మరికొందరు స్వార్ధ ప్రయోజనాల కోసం వైసీపీని టిడిపిలో చేరినట్లు ఆయన తెలిపారు. తమ పార్టీ పక్కన నిలబడి నాడు 6మంది కౌన్సిలర్లకు అండగా ఉండటంతో పాటు భవిష్యత్తులో ఉన్నత పదవులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరు చలపతిరావు, నాయకులు దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, చెర్లో సతీష్ రెడ్డి, కౌన్సిలర్లు షాహుల్, యానాది రెడ్డి, ప్రమీలమ్మ, షకీలా బేగం, అనంతమ్మ, జయంతి తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి అమ్మవారి ప్రాకారోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వేంచేసి యున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానంలో వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతి అమ్మవారి ప్రాకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు. భక్తులకు ఆలయం వారు తీర్థ ప్రసాదాలు అందించారని ఆలయ అధికారులు తెలిపారు.

## విద్యార్థి మృతదేహాన్ని కనుగొన్నారు

- బోరున ఏడ్చిన తల్లిదండ్రులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సరదాగా సముద్ర తీరం ప్రాంతం వెంబడి గడిపేందుకు వచ్చిన ఎంబీబీఎస్ విద్యార్థి షణ్ముఖ నాయుడు నేలటూరు ప్రాంతంలో నీట మునిగిన నేపథ్యంలో మృతదేహాన్ని పోలీస్ శాఖ సోమవారం వెలికి తీసింది. మూడు రోజుల క్రితం ఈ సంఘటన జరిగిన విషయం తెలిసిందే. గజ ఈతగాళ్లు నీటిలో వెళ్లి ఏపీ జెన్కో బ్రేక్ వాటర్ రాళ్ల వద్ద ఇరుక్కుపోయి ఉన్న విద్యార్థి శవాన్ని బయటకు తీశారు. తనయుడు శవాన్ని చూసిన తల్లిదండ్రులు ఏడ్చారు. డాక్టర్ కావలసిన నీవు శవమై పోయినావా అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. స్థానిక ఎస్ఐ జేపీ శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేశారు.

## పెద్దబావిని శుభ్రపరిచిన అధికారులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సైదాపురం పంచాయతీలో కొన్నాళ్ల నుండి గ్రామ పంచాయతీ ప్రజలకు దాహం తీర్చిన పెద్ద బావిలో నీరు అపరిశుభ్రంగా ఉందని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ మనోజ్ పంచాయతీ కార్యదర్శి శశి ఇంద్రాణిలతో కలిసి పెద్దబావిని పరిశీలించిన ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ బావిలోని పాచిని, చెత్తను గుర్తించిన అధికారులు వెంటనే స్పందించి బావిలోని పాచి చెత్తను తొలగించి బ్లీచింగ్ వేసి తిరిగి సైదాపురం పంచాయతీ ప్రజలుకు నీరును ఉపయోగం లోనికి తీసుకొని వచ్చామని ఎంపీడీవో తెలిపారు.

## సీపీఎం రాష్ట్ర మహాసభలకు పలువురు హాజరు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 27వ సీపీఎం రాష్ట్ర మహాసభలు జరుగుతుండగా సోమవారం 3వ రోజు జరుగుతున్నా ప్రదర్శన బహిరంగ సభకు ఆత్మకూరు నుండి పలువురు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీపీఎం టౌన్ కమిటి సభ్యులు ఆత్మకూరు నాగయ్య, మాజీ సీపీఎం టౌన్ కార్యదర్శి మొలబంటి నాగేంద్ర, కేవీపీఎస్ మండల అద్యక్షులు పేమల వెంకటయ్య, రికో మాజీ ఉద్యోగి ఉసురుపాటి బాలకొండయ్య, సీపీఎం మాజీ టౌన్ సభ్యులు సలారుద్దీన్, బాబు, సీపీఎం ఆత్మకూరు (టౌన్) బస్టాండు శాఖ సభ్యులు ఆత్మకూరు అశోక్, టి.బాజ్జి, సీపీఎం పార్టీ సానుభూతి పరులు బాలక్రిష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పరిశీలన శిభిరాన్ని సందర్శన : ఎంపీడీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దివ్యాంగుల (వికలాంగుల) పెన్షన్ వెరిఫికేషన్ సోమవారం డిస్ట్రిక్ట్ హాస్పిటల్ ఆత్మకూరులో ప్రారంభమైనది. ఎంపీడీవో పి.ఐజాక్ ప్రవీణ్ వెరిఫికేషన్ క్యాంప్‌ను సందర్శించారు. ఫిబ్రవరి 3వ తేదీ నుండి ప్రతి సోమ మంగళ బుధవారాలలో వైద్య బృందం ద్వారా ఈ వెరిఫికేషన్ నిర్వహించబడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ద్వారా షెడ్యూల్ లో తెలుపబడిన విధంగా ఆత్మకూరు డివిజన్లోని అన్ని మండలాల పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులు అయిన దివ్యాంగులు ( వికలాంగులు) ఈ వెరిఫికేషన్ కు హాజరు కావలసి ఉంటుంది. ఏ మండలం వారు ఏ తేదీలో హాజరు కావలసినది స్థానిక సచివాలయ సిబ్బంది ద్వారా ముందుగా సమాచారం అందజేయబడుతుందన్నారు. కాబట్టి అందరూ వారికి కేటాయించిన షెడ్యూల్ ప్రకారం వెరిఫికేషన్ కు హాజరు కావలసినదిగా కోరడమైనది. వెరిఫికేషన్‌కు హాజరుగు వారు తమ సదరం సర్టిఫికేట్, ఆధార్ జిరాక్స్ కాపీలను తీసుకొని రావలసినదిగా ఆయన కోరారు.

# ప్రముఖ ఆలయాల్లో వసంత పంచమి వేడుకలు





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** వసంత పంచమి పుణ్యదినం రోజున తమ పిల్లలకి అక్షరాభ్యాసం చేయించడానికి సరస్వతిదేవి ఉన్న ఆలయాలకు భక్తులు విశేషంగా తరలి వచ్చారు. సోమవారం నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి దేవస్థానంకు, మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానమునకు మరి కొన్ని దేవాలయాలకు వసంత పంచమి రోజున తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడానికి భారీగా తరలివచ్చారు. వసంత పంచమి నాడు తమ పిల్లలకు చదువు మొదలు పెడితే, విద్యలో ఉన్నతమైన స్థాయిలో ఉంటారని ప్రసిద్ధి సరస్వతీ దేవికి అంకితం చేయబడిన వసంత పంచమిని శ్రీ పంచమి అని కూడా అంటారు. ఇది శుభప్రదంగా భావిస్తారు. వసంత పంచమి నాడు ఇలా అక్షరాభ్యాసం చేయడం వల్ల తమ పిల్లలకి సరస్వతీ కటాక్షం లబించి విద్యలో తగు స్థాయిలో ఉంటారని నమ్మకం. వసంత అంటే జ్ఞానానికి, ఉల్లాసానికి, సృజనాత్మకతకు ప్రతీక, వసంత కాలంలో ప్రకృతి పచ్చదనంతో, పుష్పాలతో సుందరంగా ఉంటుంది. విద్యని మొదలుపెట్టడానికి మంచి కాలమని నమ్ముతారు. సరస్వతి దేవి జన్మించిన రోజును వసంత పంచమిగా, ఇంకోటి బ్రహ్మ సృష్టిలో విద్య, సంగీతం, కళలకు ప్రతీకగా సరస్వతి దేవిని సృష్టించాడని చెబుతున్నాయి. వేడుక ఎక్కువగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలోని హిందువులు ఎక్కువగా వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయిస్తారు.

### కార్పొరేషన్ లోన్ల కోసం అర్హులైన లబ్ధిదారులు

# ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మేనేజింగ్ డైరెక్టర్ బీసీ కార్పొరేషన్ విజయవాడ వారి నుండి 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను బీసీ, ఎకనామికల్లి వీకర్ సెక్షన్, కాపు (కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులములు) కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాల ద్వారా వాణిజ్య సముదాయాలు ఏర్పాటుకు, పశువులు కొనుగోలు పెంపకంకు మెడికల్ షాపులు ఏర్పాటు నిర్వహణ స్వయం ఉపాధిత ఆటో రిక్షా కొనుగోలు చేసి తద్వారా స్వయం ఉపాధి పొందేందుకుగాను లబ్ధిదారులంతా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, స్థానిక వార్డు సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శుల సహకారం పొందాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఓబీఎంఎస్ పోర్టల్ ద్వారా ఈనెల 7వ తేదీ వరకు లబ్ధిదారులు దరఖాస్తులను అప్లోడ్ చేయాలని సూచించారు. ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 11 వరకు దరఖాస్తుల పరిశీలన, 12 నుంచి 14వ తేదీ వరకు మండల స్థాయి అధికారులు బ్యాంకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లభ్యదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తారని తెలిపారు. 17వ తేదీ నుంచి 20 వరకు బ్యాంకర్లు రూపొందించిన లబ్ధిదారుల జాబితాను జిల్లా స్థాయి అధికారులు మంజూరు చేసి, 21 నుంచి 23వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ వారి అనుమతుల కొరకు జాబితాను నివేదించబడుతుందని కమిషనర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా ఆయా సామాజిక వర్గాల లబ్ధిదారులకు షెడ్యూల్ ప్రకటించిన పిదప పై లోన్ల మంజూరు ప్రక్రియను చేపటతామని కమిషనర్ తెలియజేశారు. అదేవిధంగా లబ్ధిదారులు తమ ఆధార్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజు ఫోటోలతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, లేదంటే సమీప సచివాలయంలోని వెల్ఫేర్ కార్యదర్శి ద్వారా సహాయం పొందగలరని కమిషనర్ సూచించారు.

## అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

● సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. పట్టణంలోనే శ్రీనివాస లే అవుట్‌లో 20లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం బాలికల పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో అయన మాట్లాడుతూ.. వరి పంట కోతకు వస్తుందని తెలిపారు. రైతులు యంత్రాలతో పంటలు కొస్తునందున తేమ శాతం ఎక్కువగా వస్తుందని, దాన్ని తగ్గించుకునేందుకు డ్రైయర్‌లను జిల్లా కలెక్టర్ మాట్లాడి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 133 సాగునీటి కలువలను 7 కోట్లతో పూడిక తియ్యడం జరిగిందని తెలిపారు. స్థానిక రైతులు పనులు చేసుకోన్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో 5 పనులకు 18 కోట్లు ఖర్చు చేసారని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించేందుకు అందురు కలసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 5న పారిశుద్ధ్యం, చోరీలపై అవగాహన



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి కూడలిలో పారిశుధ్య సమస్యను గమనించిన ఎస్ఐ తిరుమలరావు వెంటనే స్పందించారు. గ్రామంలో చెత్త, చోరీలు సమస్యపై ప్రజలు అసంతృప్తిగా ఉండగా, ఎస్ఐ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించారు. పరిస్థితిని మెరుగుపరిచేందుకు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రామయ్యను ఫోన్ ద్వారా సంప్రదించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై కార్యదర్శి స్పందించి, పారిశుధ్య నియమాలను, చోరీలను అరికట్టేందుకు పాటించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ స్థానికులకు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో, ఫిబ్రవరి 5న ఉదయం 11 గంటలకు గ్రామ సచివాలయంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పారిశుద్ధ్య ప్రాముఖ్యత, ఆరోగ్యంపై దాని ప్రభావం, ప్రభుత్వ నిబంధనల గురించి, చోరీలను అరికట్టే విధానం ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఎస్ఐ తిరుమలరావు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవడంతో, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయనున్న తీసుకున్న ఈ నిర్ణయం గ్రామాభివృద్ధికి దోహదపడనుంది.


సూర్య



**విలేకర్లు కావలెను**

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, విడవలూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సివిడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227


## విడవలూరులో నేత్రదానం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరు పంచాయతీ పరిధిలోని మన్మధరావుపేట గ్రామానికి చెందిన చలంచర్ల కృష్ణయ్య (60) నేత్రాలను ఆయన కుటుంబ సభ్యులు సోమవారం దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చివరి కోరిక మేరకు ఆయన నేత్రాలను మనసేవా సంస్థ సహకారంతో నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్‌కి దానం చేసినట్లు తెలిపారు. నేత్రాలను ఐ టెక్నీషియన్లు వేణు, వెంకటేశ్వర్లు సేకరించారు.

## బుచ్చి మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ల ఎన్నిక




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ సమావేశ భవనంలో సోమవారం జరిగిన వైస్ చైర్మన్‌ల ఎన్నికలో మొదటి వైస్ చైర్మన్‌గా 9వ వార్డు కౌన్సిలర్ ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, రెండవ వైస్ చైర్మన్‌గా ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ పటాన్ నస్రిన్, 14మంది కౌన్సిలర్లు, ఎమ్మెల్యేతో సహా15 మంది ఓట్లతో ఘనవిజయం సాధించారు. గెలిచిన వైస్ చైర్మన్ అభ్యర్థులకు సర్టిఫికెట్లనుఎన్నికల ప్రైసిడింగ్ అధికారి వ్యవహరించిన డిపిఓ శ్రీధర్ రెడ్డి అందజేశారు.

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని కలిసిన ఎన్డీఏ నాయకులు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** సోమవారం ఇందుకూరుపేట మండలంలోని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు. ఈ కార్యక్రమంలో చిరమణ జనార్దన్‌రెడ్డి, దువ్వూరు రాంమోహన్ రెడ్డి, సిహెచ్ గాంధీ, లేబూరు సతీష్ రెడ్డి, చేవూరు వెంకట్రావు, నేత్రంబాక శివప్రసాద్, నెల్లూరు వెంకటశేషయ్య, అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.